శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ముఖ్యమంత్రిని స్వాగతించిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాత వార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి నెల్లూరు నగరంలోని విపిఆర్ కళ్యాణ మండ పంలో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ డి. హరిత స్థానిక కనుపర్తిపాడు జిల్లా పరిషత్ హై స్కూలు ప్రాంగణంలో ముఖ్యమంత్రిని కలుసు కుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతించారు.

అమ్మవారి భూములను ఆక్రమించిన వారిని వదిలిపెట్టం

బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి భూములు ఎవ్వరు ఆక్రమించినా వదిలే ప్రసక్తి లేదని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు గ్రామంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు జొన్నవాడ భూములు వైసిపి నాయకులు ఆక్రమించారని పత్రికలలో కథనాలు వచ్చాయని దానిపైన పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరుపుతామని అన్నారు.40 సంవత్సరాల క్రితం జరిగిన ఈ విషయంలో వైసిపి నాయకులు,టిడిపి నాయకులు ఉన్నారా అన్న విషయాన్ని పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని చెప్పారు.40 సంవత్సరాల క్రితం టిడిపి హయాంలోనే జరిగిందని అన్నారు. అమ్మవారి భూములు ఆక్రమించిన వారు ఎవ్వరైనా వదలే ప్రసక్తి లేదని చెప్పారు.పత్రికలు వాస్తవాలు తెలుసుకొని రాయాలని అన్నారు.జొన్నవాడలో కొందిమంది అమ్మవారి సేవ చేసుకుంటు భూములు చేస్తున్నారని అటువంటి వారి భూములు వారికే ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.బుచ్చిరెడ్డిపాళెంలో ఒక అమ్మాయి చేసిన ఫిర్యాదు మేరకు జాయింట్ కలెక్టర్ ఆదేశానుసారం దేవాదాయశాఖ కమీషనర్,ఆలయ ఇఒ,తహసిల్దారు విచారణ నిర్వహించడం జరిగిందని అన్నారు.ఇందులో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడుకి,ఆలయ ఇఒకి ఎటువంటి సంబంధం లేదని అన్నారు.అమ్మవారికి సంబందించి 15 వందల ఎకరాలు ఉన్నాయి వచ్చే ఆదాయం అమ్మవారికే పెడుతున్నామని అన్నారు.కావాలని వైకాపా నాయకులపై బురద జల్లవద్దని ఆయన హితవు పలికారు.ఈకార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తహసిల్దారు ప్రమీలా,ఎంపిడిఒ నరసింహరావు, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జు నరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలా బేగం,డాక్టర్ అల్లాబక్సు,మోర్ల మురళీ, హౌసింగ్ ఏఇ గౌస్ అహ్మద్, ఎపిఎం లలితారెడ్డి, దామరమడుగు నాయకులు షేక్ అహ్మద్‌భాషా,బాస్కరయ్య, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

40 వేల గడపలకు వెళ్లాం : ఎమ్మెల్యే ప్రసన్న

బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ,అభివృద్ధి పథకాలు మంజూరు చేస్తున్నట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి తెలిపారు.దామరమడుగు గ్రామంలో పొదు పు మహిళలకు 60 లక్షల రూపాయాలు చెక్కులు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీలకు, మతాలకు,అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసు న్నట్లు తెలిపారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మానికి వెలితే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన స్పష్టం చేశారు.కేవలం ఒక్క దామరమడుగులోనే సంక్షేమపథకాలకు ఇప్పటి వరకు 17 కోట్లు రూపాయాలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు.ఇంత వరకు దేశంలో ఏ ప్రభుత్వం ఇంత పెద్దఎత్తున సంక్షేమపథకాలు మంజూరు చేయలేదని అన్నా రు.గడపగడపకు వెళ్లి వచ్చిన సంక్షేమపథకాలు తెలియజేసి,వారి సమస్యలు తెలు సుకుంటు వెళుతున్నామని ఇప్పటి వరకు 40 సచివాలయాలు 40 వేలగడపలలు పరిధిలో గడపకు తిరగడం జరిగిందని అన్నారు.వృద్ధుల ను,చిన్న పిల్లల్ని ఆప్యాయతగా పలకరిస్తు,కొంతమందికి ఎన్ఎస్ఆర్‌ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తు ఎమ్మేల్యే ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈకార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెండ్డి,వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తహసిల్దారు ప్రమీలా,ఎంపిడిఒ నరసింహరావు, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జు నరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలా బేగం,డాక్టర్ అల్లాబక్సు,మోర్ల మురళీ, బట్టా ప్రవల్లిక, హౌసింగ్ ఏఇ గౌస్ అహ్మద్, ఎపిఎం లలితారెడ్డి, దామరమడుగు నాయకులు షేక్ అహ్మద్‌భాషా,బాస్కరయ్య, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ చంద్రబాబునగర్, సి బ్లాక్ నుంచి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామాల్లో డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం వరకు నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ కూకటి ప్రసాద్, ఎఎంసి చైర్మన్ కూకటి హరిబాబుయాదవ్, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టేందుకే ' ఇదేంఖర్మ'

చేజర్ల,డిసెంబర్7ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వైఫల్యాలను ఎండకట్టేందుకోసం తెలుగుదేశం పార్టీ 'ఇదేంఖర్మ' కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ కన్నబాబు పేర్కొన్నారు. బుధవారం చేజర్ల మండలం ఆదూరుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుచేతానావస్థలో ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అడిగినమేరకు ఎన్నికల్లో గెలిపించి మూడుసంవత్సరాలపాటు అధికారంలో ఉన్నా చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. రైతులు పండించిన పంటను 11వేల రూపాయలకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ వైఫల్యం వలనే ఇలా జరుగుతుందని దళారులు రాజ్యమేలుతున్నా ప్రభుత్వం పట్టించుకొనక పోవడంలో గల ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు దళారీలకు అడ్డాగా మారాయన్నారు. రాష్ట్రంలో 5లక్షల ఇళ్ళు నిర్మించామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారని వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించకుండా టిడిపి హయాంలో నిర్మించినవాటికి రంగులు మార్చి తమ ప్రభుత్వంలో ఇళ్ళు నిర్మించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గానికి లక్ష మెజార్టీ రాలేదన్న కారణంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గంపై కన్నెర్రచేసి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. శాసనసభ్యులు గెలుపొందిన అనంతరం ఉత్తరకాలువను వెడల్పు చేశారని దాని వలన వారి బంధువులకు తప్ప నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. టిడిపి హయాంలో చివరి ఆయకట్టువరకు నీరందించామని , ప్రస్తుతం రైతులే చందాలు వేసుకొని కాలువలు చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని , మూడేళ్ళలో పొలాలకు మైక్రో న్యూట్రియన్స్‌ను ఇంతవరకు ఇవ్వలేదన్నారు . డెల్టా ప్రాంతాల్లో వరి వేయవద్దని వ్యవసాయ మంత్రి చెబుతున్నారని డెల్టాలో వరితప్ప ఇతర పంటలు పండవని వ్యవసాయ మంత్రికి తెలియదన్నారు. వ్యవసాయం అంటే తెలియనివారికి వ్యవసాయమంత్రిగా ఇవ్వడం చూస్తే ప్రభుత్వ పరిపాలన అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో పండించే వరికి కేంద్రం నుంచి ఎగుమతికోసం అనుమతులు తీసుకొనకుండా మంత్రి మాఫీయా కార్యక్రమాల్లో వైసిపి నేతలు బిజిగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టేందుకోసం 'ఇదేం ఖర్మ' అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. 9261 292612 ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే సమస్యలను తెలుసుకుంటా మన్నారు. కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంబంధిత అధ్యక్షులకు కుర్చీలేకుండా అవమాన పరిచారని ఎద్దేవా చేశారు. బిసిలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న విషయాన్ని గుర్తించి బిసి సదస్సులకు హాజరైనంతమాత్రాన వారు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా టిడిపి బిసిల అభివృద్ధికి పాటుపడిందన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, టిడిపి నాయకులు అచ్చాల చెంచునారాయణరెడ్డి, చీర్ల వెంకటయ్య, పొత్తూరు పెంచలనాయుడు, సుధీర్, తెల్లబాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు .

జొన్నవాడ కామాక్షితాయి హుండి లెక్కింపు

బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం హుండి లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ,ధర్మదాయశాఖ అధికారులు,చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు సమక్షంలో నిర్వహించారు.6-12-2022 నుండి 74 రోజులపాలకు శ్రీవార్ల హుండి లెక్కించడమైందని అధికారులు తెలిపారు. 74రోజులకు ఆదాయం 44,49,710, బంగారం 64 గ్రాముల 220 మిల్లీగ్రాములు, వెండి 515 గ్రాముల 5 వందల మిల్లీ గ్రాములు,యుఎస్ఎ డాలం 1,సింగపూర్ డాలర్లు 10, భక్తులు శ్రీవార్ల హుండి ద్వారా సమర్పించారు. అన్నదానం హుండి ద్వారా 1,75,862,వచ్చినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా దేవాదాయశాఖ అధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు డివిజన్ ఇనస్పెక్టర్ ఎం సుధీర్, దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరువాయి పాటి నందకుమార్, ముంగరశివకుమార్, ఎక్స్‌అపిషియా సభ్యులు ఎస్ శశిశేఖర్,బ్యాంకు మేనేజర్ శివకుమార్, బ్యాంకు అప్రైజర్ కె ఎన్ బి సింగ్, ఆలయ సిబ్బంది, పోలీసులు,స్థానికబ్యాంకు అధికారులు విద్యాసాగర్,కృష్ణ, రిటైడ్‌ఉద్యోగులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదవుల అమ్మకం అభివృద్ధిశూన్యం

వరికుంటపాడు,డిశంబర్7,ప్రభాతవార్త: 25సంవత్సరాలు అధికారం అప్పజెప్పినా ఉదయగిరి నియోజకవర్గానికి మేకపాటి.చంద్రశేఖరరెడ్డి ఏరకమైన అభివృద్ధి చేయలేదంటు పదవులు అమ్ముకుంటు రాజకీయం చేస్తున్నారంటు మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని వెంకటరామారావు విమర్శనాస్త్రాలు గుప్పించారు.బుదవారం పెద్దిరెడ్డిపల్లె గ్రామంలో జరిగిన ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని,మాజీ జెట్.పి చైర్మన్ చెంచల్‌బాబు యాదవ్‌లు పాల్గొన్నారు.వీరికి మండల కన్వీనర్ చంద్రా.మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం వైకాపా ప్రభుత్వంలో వివిద రాకాల సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతి ఇంటికి తిరిగి ఇదేమాఖర్మ రాష్ట్రానికి కరపత్రాలు పంపిణిచేసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు మీకు తెలుగుదేశంపార్టీ అండగా వుంటుందని బరోసనిచ్చారు.ఈసందర్భంగా మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి ఆష్టం అదోగతి పాలైందని అన్నారు.ప్రస్తుత ఎం.ఎల్.ఎ మేకపాటి.చంద్రశేఖరరెడ్డి పదికి,పాతిక్కి కన్వీనర్ పదవులు అమ్ముకుంటు ప్రజాసమస్యలను విశ్మరించారని ఎద్దేవచేశారు. జగన్ ప్రభుత్వం లిక్కర్ మైనింగ్ ఇసుకల్లో వాటాలు పంచుకుంటు ప్రజలకు అమ్మవడి ఇతర పదకాలతో మాయ చేస్తున్నారని అనంతపురం జిల్లాలో వై.సి.పికి చెందిన ఓఎం.ఎల్.ఎ గుడ్మార్నింగ్ ఎం.ఎల్.ఎఅంటు రోడ్లపై తిరుగుతు మటన్,చికెన్,గుడ్లల్లో కూడా వసూళ్ళకు పాల్పడతున్నారని అపహాస్యంగా మాట్లాడారు .తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపుడు 3600ఓట్ల రూపాయల నిధులు తెచ్చి ఉదయగిరి నియోజకవర్గాన్ని తాను అభివృద్ధిచేశానని కాని నేడు శేఖరన్న ఏఅభివృద్ధి కార్యక్రమం చేయకపోగ ఉదయగిరి ట్యాంక్‌బండ్‌ను అభివృద్ధిచేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు.నేడు ఏగడపకు వెళ్ళినా జగన్‌కు ఎందుకు ఓటువేశామంటు ఇదేంఖర్మని తలలు పట్టుకుంటున్నారని అన్నారు.జగన్‌కు మతిబ్రమించి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారన్నారు.ఒక రాష్ట్రానికి రాజదానిలేనిరాష్ట్రం ఏదైనా వుందంటే అది ఆంధ్రప్రదేశేనని అన్నారు.కనీసం ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్తితులలో రాష్ట్రం వుందని అప్పులకోసం ఒకవ్యక్తిడిల్లీలో పిచ్చోడిలా తిరుగుతున్నారంటూ ఎద్దేవచేశారు.ఇప్పటికైనా ప్రజానీకం దొంగలు, దోపిడీదారులకు కాకుండ మంచి వాళ్ళకు సేవచేసేవారికి ఓట్లువేసి గెలిపించాలని కోరారు.రాష్ట్రం శుభిక్షంగా వుండాలంటే 2024లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించుకోవలసిన భాద్యత ప్రతికార్యకర్తపై వుందని ఆయనఅన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య,క్లస్టర్ ఇన్‌చార్జ్ నాదేండ్ల రాజా,మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్,తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ బి.సి సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు,దుత్తలూరు మాజీ ఎం.పి.పి శ్రీకుర్తి రవీంద్రబాబు,ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న,ఎస్.సి సెల్ అధ్యక్షుడు లాబన్‌మహిళా నాయకురాలు శాంతమ్మ,భాగ్యలక్ష్మి,నేతలు తెల్లగొర్ల వెంకటయ్య,ఆరోన్,వెంగయ్య,వెంగల్‌రావు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సెక్రటరీ బాకూరి చంద్రమోహన్‌కు ఘనంగా నివాళులు

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త: విశాఖపట్నంలో వార్డు శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తూ తీవ్ర పని ఒత్తిడి కారణంతో బుధవారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందిన బాకూరి చంద్రమోహన్‌కు నెల్లూరు జిల్లా జేఏసీ తరపున నెల్లూరు జిల్లా వార్డ్ ఎన్‌విరాన్‌మెంట్ శానిటేషన్ సెక్రటరీలు బుధవారం సాయంత్రం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నివాళులు అర్పించారు. ఈ నివాళులు నెల్లూరు జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ దారా సురేష్‌బాబు, బాలరాజన్, పాండురంగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు మల్లికార్జున, మల్లి, మురళీరెడ్డి, కోటి, ఎస్.ఎం.కె.రావు, సురేష్, నవాజ్, రబ్బానీ, నీరజ, ప్రవల్లిక, ముజాహిద్, ఫయాజ్, పవన్‌చంద్ర, రఫిపాల్గొన్నారు.

తుఫాన్‌కు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

బిట్రగుంట, డిసెంబరు 7 ప్రభాతవార్త బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బుధవారం సాయం త్రానికి తుఫాన్‌గా బలపడినందున మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున ముంపుకు గురయ్యే గ్రామాలతో పాటు సముద్ర తీర ప్రాంతాలలో జాలర్లు వేటకు వెళ్లకుండా, వెళ్లిన వారు సురక్షితంగా వచ్చేందుకు హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు.కంట్రోల్ రూమ్‌లో ఈ నెల 7 నుండి 12వ తేది వరకు అధికారులు అందుబాటులో వుంటారని అంతేకాకుండా గ్రామాలలో విఆర్వోలు, సచివాలయ సిబ్బంది అందుబాటులో వుండాలని ఆయన ఆదేశించారు.

ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే చంద్రబాబు సియం కావాలి

కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన పీడ, ఖర్మ తొలగాలంటే రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి పట్టణ 26వ వార్డులో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అన్న కార్యక్రమాన్ని మాలేపాటి సుబ్బానాయుడు చేపట్టారు. సౌత్ జనతాపేటలోని ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ కరపత్రాలను అందజేశారు. వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ మూడున్నరేళ్ళ పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. అభివృద్ధి, సంక్షేమాలు అటకెక్కాయన్నారు. దాడులు, దోపడీలు, అవినీతి, అక్రమాలతో రాష్ట్రం అట్టుడుకుతోందన్నారు. పలు విధాలుగా ప్రజలు ఈ ప్రభుత్వం వేధిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాకరంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించి రానున్న ఎన్నికలలో చంద్రబాబుకు పట్టంకడతామనడం ఎంతో సంతోషంగా వుందన్నారు. కావలి నియోజకవర్గంలో, పట్టణంలో అభివృద్ధి కానరాలేదన్నారు. అవినీతి అక్రమాలు ఎక్కువైపోయాయన్నారు. రానున్న ఎన్నికలలో సియం జగన్‌రెడ్డిని ఇంటి బాట పట్టిస్తే తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, కుందుర్తి కిరణ్‌కుమార్, పల్లపు కుమార్, ఉప్పుటూరి బాలగురుస్వామి, ఏగూరు చంద్రశేఖర్, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ముఖ్యమంత్రి పర్యటన సమయపాలనతో బందోబస్తు నిర్వహించిన సిబ్బందికి, పోలీసు అధికారులకు ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ విజయరావు అభినందనలు తెలిపారు. విపిఆర్ కన్వెక్షన్ సెంటర్‌లో వివాహ వేడుకల్లో పాల్గొని తిరిగి బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించడమైనదని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పకడ్బంధీగా భద్రతా ఏర్పాట్లు చేసి ప్రజలకు కానీ, ట్రాఫిక్‌కు గానీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా విధులు నిర్వహించామన్నారు.

సీఎంను కలిసిన మేయర్ స్రవంతి జయవర్ధన్

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త: నెల్లూరు నగరంలో జరిగిన వివాహ వేడుక నెల్లూరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి నెల్లూరు సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ స్వాగతం పలికారు.

సీఎంకు ఘనస్వాగతం పలుకుతున్న ప్రముఖులు

మాకిచ్చిన భూమిని మాకే కేటాయించాలి

నీతారామపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త: గతంలో ప్రబుత్వం ద్వారా మాకిచ్చిన భూమిని మాకు కేటాయించాలని మండలంలోని నాగరాజుపల్లి ఎస్‌టి కాలనీవాసులు బుధవారం తహసిల్దారు షేక్ షాజియాబేగంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నాగరాజుపల్లి గ్రామం నందు 40 సంవత్సరాలుగా ఎస్‌టి కులానికి చెందిన సుమారు 50 కుటుంబాలు నివాసం ఉంటున్నామని అయితే గతంలో 1991 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తమ 50 కుటుంబాలకు ఇంటి స్థలాలకోసం సర్వే నెంబర్ 91-1లో సుమారు 6.2 ఏకరాలు భూమిని కేటాయించిందని అయితే అందులో నుండి రెండు ఎకరాల భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు రికార్డులో ఉందని ఈవిషయమై అధికారులు చొరవ చూపి తమకు కేటాయించిన భూమితోపాటు 91-2లో ఉన్న ప్రభుత్వ భూమిని కలిపి 7 ఏకరాలా 80 సెంట్లు భూమిని తమ 50 కుటుంబాలకు సర్వేచేసి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసుకునేందుకు హద్దులు చూపించాలని కోరారు. అనంతరం తహసిల్దారు మాట్లాడుతు 91-1 సర్వే నెంబర్ గల 6 ఏకరాల భూమిలో రెండు ఏకరాలు ప్రభుత్వం ఆదీనంలో ఉంచుకోవాలని హైకోర్టు ఉత్తర్వులలో పేర్కున్నదని కోర్టు ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

బిసిలపై దౌర్జన్యాలు సహించేది లేదు

ఉదయగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త: బిసిలపై జరుగుతున్న అక్రమాలపై తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పి .చెంచలబాబుయాదవ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలసి ఉదయగిరి తహసిల్దారుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిసిల అణచవేతే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన ఉందని దాడులు,దౌర్జన్యాలు అక్రమ కేసులు తప్ప బిసిలకు ఒరిగింది ఏమి లేదని తెలిపారు. బిసి సంక్షేమాన్ని మంట గలిపిన జగన్‌రెడ్డి బిసిలపై కపటిప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులలోను అంకెల గారడితో బిసిలకు నమ్మక ద్రోహం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని అన్నారు.నామినేడెట్ పోస్టులలో బిసిలకు అన్యాయం చేశారని పధకాల పేరుతో చేతివృత్తులవారికి ద్రోహం చేశారని అన్నారు. కాని టిడిపి పాలనలో బిసిలకు మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన దాఖలాలు లేవని ముందు ముందు కూడా నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని టిడిపి పార్టీ బిసిలకు అండగా ఉంటుందని తెలిపారు.బిసిలపై దౌర్జన్యాలు దొంగకేసులు,మానుకోవాలని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బైన్న, వెంకటేశ్వర్లు, ఓబుల్‌రెడ్డి, మస్తాన్‌బాబు, సందానిభాషా,టిఎస్ఎఫ్ నాయకులు శివ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో 17 వందల కొత్త పుస్తకాలు

విడవలూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త: విడవలూరు మండలంలోని గ్రంధాలయంలో నూతన ఆవిష్కరణలను చేర్చిన పుస్తకాలు సుమారు 15 వందల నుండి 17 వందల వరకు వున్నట్లు లైబ్రరియన్ నిరూప తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు వచ్చాయని తదుపరి లైబ్రరికి వచ్చాయని ఆమె తెలిపారు.ఈ పుస్తకాలలో విద్యా,వా్యపారం,అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించి ఉన్నాయని ఆమె వివరించారు.మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.గతంలోకంటే ప్రస్తుతం గ్రంధాలయానికి పాటకులు పెరిగెరాని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్‌జీవో శేఖర్ విద్యార్దిని విద్యార్దులు,పలువురుగ్రామస్తులు ఉన్నారు.

రోగులకు రొట్టెలు,పండ్లు పంపీణి

బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త: ప్రపంచ మేధవి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి ,బిసి ,మైనార్టీ వెల్‌ఫేర్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహు కొనియాడారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు ఆయన రొట్టెలు, పండ్లు పంపీణి చేశారు. అలాగే స్థానిక అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ చిత్రపటాని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అంటరానితనం కోసం కృషి చేశాని మహనీయుడని ప్రశంసించారు.బడగు,బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి వారిని ఉన్నత స్థానానికి తీసుకొని వెళ్లిన మహనీయుడు అని కొనియాడారు.ప్రజలకు ఓటు హక్కు కల్పించి ఓటు విలువ తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఈకార్యక్రమంలో భూపతి రఘునాథ్, ఎస్‌టి అబ్దుల్లా, పల్లాపల్లి రామయ్య,శ్రీనివాసులు,వెంకయ్య,అంకయ్య, దయాకర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

బిట్రగుంట, డిసెంబరు 7 ప్రభాతవార్త: బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడివో ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని కావలి డివిజన్ అధికారిణి కనకదుర్గాభవానీ తనిఖీ చేసి అభివృద్ధి ప్రణాళిక తయారీపై పంచాయతీ సర్పంచ్‌లకు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి ప్రణాళిక తయారు చేసేటప్పుడు గ్రామాలలో ప్రాధాన్యత రంగాలు, సమస్యలు గుర్తించి నిధులు ఖర్చు చేసే విధంగా మెళుకవ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత తదితరులు పాల్గొన్నారు.

మంచానికి పరిమతమైన నన్ను ఆదుకోండి....

ఉదయగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త:ఉదయగిరి మండలం కుర్రపల్లి బిసి కాలనీకి చెందిన బత్తుల నాగరాజు అక్టోబర్ 4 దీపావళి రోజున బంకులో కూర్చుని ఉండగా రక్తపింజిరి అనే పాము కాటు వేసింది.ఎంఎబిఇడి చదువుకున్న అతనికి ఈ మద్యనే పెండ్లి అయి 3 నెలల బాబు ఉన్నాడు.చదువుకున్నాకూడా ఉద్యోగం లేని కారణంగా కాశీనాయన సెంటర్‌లో చిన్న బంకుపెట్ట చాలీచాలని ఆదాయంతో జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో పాము కాటు వేయగా నెల్లూరు ప్రవేటు హాస్పటల్‌లో చికిత్స చేయించుకోగా 70 వేల రూపాయాలు వరకు ఖర్చు అయింది.కాలుకు వచ్చిన ఇన్‌పెక్షన్ ప్రతి రోజు చికిత్స నిమిత్తం 4 వందల నుండి 5 వందల వరకు ఖర్చు అవుతున్నది అప్పటి నుండి నడవలేక మంచానికే పరిమితమైన అతను తన కుటుంబాన్ని తనను ఆదుకోవాలని ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు.

బోగోలులో దత్తజయంతి

బిట్రగుంట, డిసెంబరు 7 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బోగోలు రాజా వీధిలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో బుధవారం దత్తాత్రేయ జయంతి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మందిర సాయి సేవకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం బచ్చు అమరా ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆనంద్‌సాగర్ ఆధ్వర్యంలో జరిగింది.

కాలనీకి " జైభీమ్‌నగర్‌గా " పేరు నామకరణం హర్షనీయం

బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త: బుచ్చిరెడ్డిపాళెంలోని హరిజనవాడకు బైభీమ్‌నగర్‌గా పేరు పెట్టేందుకు తీర్మానం చేసిన అధికారులకు నాయకులు మాలమహానాడు జిల్లా ఉపాధ్యాక్షులు లాలం పెంచలయ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1998లో ప్రభుత్వం వారు పేద దళితులకు 3 వందల కుటుంబాలకు ఇండ్ల నివేశ స్థలాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కాలనీ ఏర్పాటు కూడా చేయడం జరిగిందని ఆయన చెప్పారు.కానీ కాలనీకి నామకరణం లేనందువల్ల స్థానికులు జిల్లా కలెక్టర్‌ని కలిసి జైభీమ్ నగర్‌గా పేరు ఏర్పాటు చేయాలసిందిగా కోరడమైనదని తెలిపారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కమీషనర్‌ని కూడా కలవడం జరిగిందని చెప్పారు. తహసిల్దారుకి,ఎంపిడిఒకి కూడా విన్నవించుకోవడం జరిగిందని చెప్పారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,కౌన్సిలర్లు కాలనీకి బైభీమ్ నగర్ పేరు తీర్మానం చేసినందుకు 20 వార్డు కౌన్సిలర్లందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే హరిజనవాడ అబివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న సూదల రమణయ్యకి, నాగరాజు,గంగపట్నం శ్రావణ్,వాసు,జూగుంట రాజశేఖర్, లాలంపవన్‌కుమార్,ప్రత్యేకంగా స్వర్ణా వెంకయ్య ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

150 రోజుల పాటు పేదల ఆకలి తీరుస్తున్న జనసేన సిద్దు !

కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త: డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఆశయాల బాటలో 150 రోజుల పాటు నిరంతరాయంగా జనసేన నాయకుడు యం.వి.సిద్దు అన్నంబండి ద్వారా పేదల ఆకలితీర్చిన ఘనత ఆయనకు దక్కిందని జనసేన జిల్లా అధ్యక్షులు మణుక్రాంత్‌రెడ్డి తెలిపారు. కావలి ఏరియా వైద్యశాలలో పవనన్న అన్నంబండి ద్వారా పేదలకు ఉచిత భోజనం అందజేస్తున్న కార్యక్రమం 150వ రోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో మణుక్రాంత్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని పేదలకు భోజనం అందించి మాట్లాడారు. పేదలకు నిత్యం వంద మందికిపైగా ఉచితంగా భోజనం అందించడం సిద్దు సేవలకు నిదర్శనమన్నారు. ఇది గోప్ప సేవ అని అభినందించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని అధిష్టానం ఖచ్చితంగా గుర్తిస్తుందన్నారు. పవన్‌కళ్యాణ్ అభిమానిగా యం.వి.సిద్దు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు. జనసేన పార్టీ బలోపేతం కోసం సిద్దు ఎంతో బలంగా పనిచేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత సిద్దు మాట్లాడుతూ పేద వారి ఆకలి తీర్చడమే తన లక్ష్యమన్నారు. కావలి చుట్టు పక్కల ప్రాంతాల నుండి ఎంతో మంది వైద్యం కోసం కావలి ఏరియా వైద్యశాలకు వస్తారన్నారు. వైద్యం చేయించుకొని వీళ్లంతా ఆకలితో కడుపు మాడ్చుకొని ఇంటికి వెళ్తున్న సన్నివేశాన్ని గమనించానన్నారు. వెంటనే స్పందించి తమ అధినాయకుడు పవన్‌కళ్యాణ్ ఆశయాన్ని నెరవేర్చాలన్న సంకల్పంతో పవనన్న అన్నంబండి ద్వారా ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎండా వానను సైతం లెక్కచేయకుండా నిత్యం పేదలకు ఉచితంగా భోజనం అందజేసి ఆకలి తీరుస్తున్నానన్నారు. భగవంతుడు తనకు శక్తి ఇచ్చినంత వరకు పేదలకు ఆకలి తీరుస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్, ప్రధాన కార్యదర్శి మున్వర్, కాపు, బలిజ సంక్షేమ సంఘం కావలి డివిజన్ అధ్యక్షులు, జనసేన సీనియర్ నేత తోట శేషయ్య, రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, సురేంద్రనాయుడు, మనోజ్, తోట సాయి, చిన్నా, జోషి, చేవూరు సాయి, కరీం, హరీష్, నవీన్, బ్రహ్మయ్య, కార్తీక్, మనోహర్, ఖమర్, ధర్మతేజ, తదితరులు పాల్గొన్నారు.

శంకరమఠంలో దత్తజయంతి

కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త: కావలి పట్టణ పాతవూరులోని శ్రీ శంకరమఠంలో శ్రీ దత్తజయంతి సందర్భంగా బుధవారం శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. శంకరమఠం పూజారులు రామచంద్రరావు, మల్లికార్జునశర్మలు శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అలంకారాలు చేశారు. భక్తులకు సౌకర్యాలు కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కావలి నుంచి టంగుటూరి జయశ్రీచే 'దత్తచరిత్ర' ప్రవచనం జరిగింది. గురుచరిత్ర పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో శంకరమఠం అధ్యక్షులు కసవరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు టంగుటూరి ప్రకాష్‌రావు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు,డిసెంబరు 7 ప్రభాతవార్త : పొదుపు గ్రూపులకు బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి లోకి రావాలని సంఘమిత్ర ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. కోవూరు మండలం వేగూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో బుధవారం రెండు పొదుపు గ్రూపులకు ఒక్కో గ్రూపుకు 15 లక్షల మేర రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఒక నెల వ్యవధిలో ఈ బ్యాంకు ద్వారా 9 గ్రూపులకు 1.18 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. గ్రూపులు కూడా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా తిరిగి బ్యాంకుకు రుణాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఉదయ్, వెలుగు సీసీ సౌరీ, గ్రూపు సభ్యులు ఉన్నారు.

సహస్ర దీపాలంకరణ సేవ నేడు

కోవూరు,డిసెంబరు 7 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన సహస్ర దీప మండపంలో గురువారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య తెలిపారు.

నాగవరపమ్మకు ప్రత్యేక అభిషేక పూజలు

కోవూరు,డిసెంబరు 7 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో బుధవారం ఆలయంలో అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణచైతన్య,కోడలు శ్రావణి ఆధ్వర్యంలో 70 మంది మహిళలకు చీరలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పి. మారుతీ నాగార్జున, పి. సత్యవతి, పి. మహన్నిత, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, తదితరులు ఉన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే శిక్షణకు గీతాంజలి విద్యార్థి ఎంపిక

కోవూరు,డిసెంబరు 7 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థి జి. నిఖిల్ గత నెల 20 వ తేది నుంచి గుజరాత్ రాష్ట్రంలోని ఆనంద్ జిల్లా సర్ధార్ పటేల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రీ రిపబ్లిక్ డే శిక్షణకు ఎంపికై విజయవంతంగా పూర్తిచేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో విద్యార్థి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక కావడం ద్వారా తమ కళాశాల గౌరవాన్ని , ప్రతిష్టను మరింత ఇనుమడింపజేశారన్నారు. అనంతపూర్ పరిధిలోని జహరల్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో కేవలం తమ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం పట్ల తమకెంతో గర్వకారణంగా ఉందని కళాశాల కార్యదర్శి ఎన్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

జర్నలిస్టులు అందరికీ మెడికవర్ హెల్త్ కార్డులు

నెల్లూరు టౌన్, డిసెంబరు 7, ప్రభాతవార్త: జర్నలిస్టులకు అన్ని విధాల సహకరిస్తామని నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రి అందించిన జర్నలిస్టుల రాయితీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎం.చంద్రశేఖర్, మెడికవర్ వైద్యశాల జోనల్ ఇన్‌చార్జ్ మహేశ్వరరెడ్డి, మెడికవర్ డాక్టర్ నెల్లూరు ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ సామ్నా, అధ్యక్ష కార్యదర్శులు సర్వేపల్లి రామ్మూర్తి, జి.అనుక్ తదితరులు పాల్గొన్నారు.

ఏమి ఆశించకుండా చేసేదే సేవ

నెల్లూరు టౌన్, డిసెంబరు 7, ప్రభాతవార్త: సేవ ద్వారానే మనిషికి నిజమైన సంతృప్తి కలుగుతుందని శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూధనాచారి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ మరియు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారి ఏసి కాన్ఫరెన్స్ హాలు నందు అంతర్జాతీయ స్వచ్ఛంధ సేవకుల దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పి.మన్యరేంద్ర శర్మ, కర్రె మల్లేశం, భగవాన్‌రెడ్డి, నిమ్స్ శ్రీహరిరాజు, లక్ష్మీ సూర్యలత, ఎం.మధుసూదన్‌రావు, మధుసూదన్, పిట్టల అంజయ్య, ఆలియా భానులను సేవారత్న అవార్డులతో సత్కరించారు. డాక్టర్ సగిలి సుధారాణి, ఎస్.వి.రవిప్రకాష్‌రావు, కపిలవాయి అశోక్‌బాబులను సాహిత్యరత్న అవార్డుతో సత్కరించారు. అనంతరం ఎం.రామచంద్రరావు, ఆదూరి కళాధర్‌రాజు, సోమ అంజిరెడ్డి, జాలిస్టార్ సాంబశివరావు, చిట్టి బాలనాగేశ్వరరావులకు కళారత్న అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎస్.పి.భారతి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా పర్యాటక శాఖా చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త, సర్వజన సేవా ట్రస్టు చైర్మన్ ఉన్నం సుబ్బారావు, నిర్వాహకులు కె.మురళీమోహన్‌రాజు, ఎస్.రామచంద్రరావు, పొదిలి కనకరత్నం, వై.చంద్రశేఖర్‌రెడ్డి, భూపాలరావు, కళ్యాణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఛలో బిసి గర్జనకు తరలిన కలువాయి బిసి నేతలు

కలువాయి డిసెంబర్ 7 ప్రభాతవార్త: విజయవాడలో నిర్వహిస్తున ఛలో బిసి గర్జనకు కలువాయి మండలంలో నుండి బిసి సంఘంనాయకులు కలువాయి జడ్‌పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో తరలివెళ్లారు.ముందుగా స్థానికవైసిపి కార్యాలయం నందు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి సారద్యంలో ఏర్పాటు చేసిన బస్సులలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం హయాంలో బిసిలకు పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నారని వారు ప్రశంసించారు.ఈకార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు అనీల్‌రెడ్డి, చల్లా సుబ్బరామిరామిరెడ్డి జెండా వూపి వారిని సాగనంపారు. మండలంలోని ఆయా గ్రామల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,బిసి సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

పంచాయితీ అబివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

ఉదయగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త ఉదయగిరి మండలం శకునాలపల్లి రైతు భరోసా కేంద్రంలో బుధవారం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శలు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతు 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి ప్రస్తుతం మనకున్న పథకాలు నవరత్నాలు ,ఉపాధిహామి పథకం,నాడు-నేడు జలజీవన్ మిషన్, విద్యావైద్య రంగాలకు సంబంధించిన పథకాల ద్వారా సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ అబివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. గ్రామాలు ఆర్థిక అభివృద్ధి చెందాలంటే అందుకు తగ్గ ప్రణాళిక వేసుకొని గ్రామ పంచాయితీల ఆదాయాన్ని పెంచుకోవాలని చెప్పారు.ఎంఇఒ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతు అందరి భాగస్వామ్యంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లికార్జున,ఇంచార్జి ఏపిఒ శ్రీనివాసులు,ఏపిఎం ఖాజారంతుల్లా,పంచాయితీ కార్యదర్శలు ఖరిముల్లా,అమర్‌నాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చి నుండి భారీగా జైహో బిసి గర్జనకు

బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే బిసి గర్జనలో పాల్గొనేందుకు బుచ్చిరెడ్డిపాళెం నుండి వైసిపి నాయకులు మోర్ల మురళీ నేతృత్వంలో మండలాధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు ,కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్ ,బొర్రురాముల పర్యవేక్షణలో పెద్ద ఎత్తున బిసి నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఇంతవరకు ఏ పార్టీ బిసిలకు ఇంతపెద్ద అవకాశాలు కల్పించలేదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు పెద్ద పీట వేశారని వారు ప్రశంసించారు.పెద్ద ఎత్తున కార్లు,బస్సులలో బుచ్చిరెడ్డిపాళెం నుండి బిసి నాయకులు తరలివెళ్లారు.

కబడ్డీ పోటీల విజేతలను అభినందించిన నగళ్ళ కిరణ్

కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పోటీలలో కావలి శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. విజయం సాధించిన ఈ విద్యార్థినులను బుధవారం కళాశాల కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్ అభినందించారు. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 5వ తేది నెల్లూరులో నిర్వహించిన కబడ్డీ పోటీలలో తమ కళాశాల విద్యార్థినులు రన్నర్స్‌గా రాణించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. గత వారంలో ఆత్మకూరులో జరిగిన బాలుర కబడ్డీ పోటీలలో తమ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు. తమ కళాశాలలో విద్యార్థులు చదువులో పట్టణంలోనే మొదటి స్థానంలో నిలిచారన్నారు. క్రమశిక్షణతో విద్య బోధించడంతో పాటు ఆటలకు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బిసి గర్జనకు బయలుదేరిన కావలి వైసిపి నేతలు

కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త విజయవాడలో బుధవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బిసి గర్జనకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బిసి నేతలు బయలుదేరి వెళ్లారు. కావలి ఎమ్మెల్యే నివాసం నుంచి జయహో జగనన్న అంటూ బిసి నేతలు,వైసిపి నాయకులు బస్సులలో విజయవాడకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో బిసిలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

బిసి మహాసభలకు బయుదేరిన నాయకులు

కలిగిరి,డిశెంబర్07, ప్రభాతవార్త:విజయ వాడలో జరుగుతున్న బిసి మహాసభలకు కలిగిరి నుండి బిసి నేతలు పెద్దసంఖ్యలో బయలు దేరారు.కలిగిరి మండల వైసిపి కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల నలు మూలలనుండి బిసి నేతలు కలిగిరికి చేరుకున్నారు. కలిగిరినుండి బిసి మహాసభలు జరిగే విజయవాడకు బస్సులలోపెద్దసంఖ్యలో బిసి నేతలు బయలు దేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాలకు ఆశాకిరణంగా ఉన్న వైయస్ జగన్మోహన్‌రెడ్డి అంటే బిసిలకుఅభిమానమన్నారు. జగన్ నాయకత్వంలోనే బిసిల అబివృద్ధి తప్పక జరుగుతుందని నమ్మకం కలిగిందన్నారు.బిసిల పక్షపాతిగా వైయస్సార్ పార్టీ నలుదిక్కులా వ్యాపించిందన్నారు.

గ్రామాల అబివృద్ధికి ప్రతిఒక్కరూ పాటు పడాలి;పాలూరి

కలిగిరి, డిశెంబర్7, ప్రభాతవార్త :గ్రామాల అబివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని కలిగిరి జడ్పీటీసి సభ్యులు పాలూరి మాల్యాద్రిరెడ్డి తెలిపారు.బుదవారంకలిగిరి మండల యం పిడిఒ కార్యాలయంలో జిపిడిపి మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది.ఈ శిక్షణాకార్యక్రమానికి ముక్య అతిదులుగా పాలూరి హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డు తూ2023..24ఆర్థిక సంవత్సరానికి సంభందించి బడ్జెట్ తయారీకిఆర్థిక ప్రణాళీకలు తయారు చేసుకోవల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు.గ్రామ పంచాయితీలు అన్ని విభాగాలనుండి ప్రణాళీకలు తయారు చేసుకొని బడ్జెట్ కేటాయింపులకు తగిన నివేదికలుతయారు చేసుకోవాలని సూచించారు. యం పిడిఒ కళాదర్ ఆద్వర్యంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో సూఫర్‌నెంట్ బ్రహ్మాచారి,ఎపిఏ శ్రీనివాసులు, ప్రజాప్రతినాదులు తదితరులు పాల్గొన్నారు.

రత్నం పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

కావలి రూరల్, డిసెంబరు 7 ప్రభాతవార్త కావలిలోని డాక్టర్ కిషోర్ రత్నం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఘనంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ స్పోర్ట్స్‌మీట్‌లో విద్యార్థులకు ఆటల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.సాంబశివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కె.కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. కిండర్ గార్డెన్ నుంచి హైస్కూలు వరకు విద్యార్థులు పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులు అందజేయడంజరుగుతుందన్నారు.మేనేజర్ యం.యల్.ఎన్.ప్రసాద్,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

వైకల్య నిర్ధారిత వైద్యశిబిరం

వింజమూరు,డిసెంబర్7ప్రభాతవార్త: వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రత్యేక అవసరాల కలిగిన పిల్లల కోసం వైకల్య నిర్ధారిత వైద్యశిబిరాన్ని బుధవారం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కొంతమంది చిన్నారులు కొన్ని ప్రత్యేక సౌకర్యాల కోసం బాధపడుతున్నారని వారికి చేయూతగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ముందుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తెచ్చాడన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల రూపురేఖలను మార్చి కార్పోరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి వారి వైకల్య నిర్ధారితను గుర్తించి వారికి అవసరమైన పరికరాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం జిల్లా సహిత సమన్వయ కర్త సితారి ధనమ్మ శిబిరానికి వచ్చిన ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లలకు వైద్యపరిక్షలు నిర్వహించారు. జిల్లాలో 300మంది ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి సైకిళ్ళను , ఉచిత ఉపకరణాలను పంపిణీ చేస్తామన్నారు. మండల కేంద్రాల్లోని భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేక విద్యాబోధనను అందిస్తు వారి ఆరోగ్యానికి ఆసరాగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంఇఒ మాలకొండలరావ్, ఎంపిడిఒ ప్రసన్నకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, నాయకులు బండి కృష్ణారెడ్డి, మందాది గోవిందరెడ్డి, ఎం.రాజారెడ్డి, రొడ్డా కొండయ్య, అంకినపల్లి నర్శింహారెడ్డి, నీలం సంజీవరెడ్డి, బుక్కాపురం సర్పంచ్ సి.హెచ్.రసూల్, ఉపసర్పంచ్ కాటం రమణారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులు, గణపం పెదమాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్నాధ రథయాత్ర జనవరి 7న జయప్రదం చేయాలి

కావలి, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రజల సంక్షేమం కోసం జనవరి 7వ తేది కావలిలో జగన్నాధ రథయాత్రను అంగరంగ వైభవంగా కనులవిందుగా నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా ఇస్కాన్ మందిర బాధ్యులు సుఖదేవ్ మహరాజ్ తెలిపారు. కావలి ఇస్కాన్ ఆలయంలో జగన్నాధ రథయాత్ర పోస్టర్లను బుధవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం సుఖదేవ్ మహరాజ్ మీడియాతో మాట్లాడారు. ఒరిస్సా రాష్ట్రంలోని పూరి క్షేత్రంలో ప్రపంచంలోనే ప్రత్యేకతను చాటిచెప్పేలా జగన్నాధ రథయాత్ర జరుగుతుందన్నారు. ఈ రథయాత్రలో ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి పాల్గొని జగన్నాధుడిని దర్శించుకుంటారన్నారు. అలాంటి రథయాత్ర జనవరి 7వ తేది కావలి పట్టణంలో మధ్యాహ్నం 2.30 గంటలకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఇప్పటికి ఏడు పర్యాయాలు నిర్వహించడం జరిగిందన్నారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాల పాటు ఈ యాత్ర నిర్వహించలేదన్నారు. కావలి పట్టణంలో పలు వీధుల మీదుగా రథయాత్ర పిహెచ్ఆర్ఆర్ కళ్యాణ మండపానికి చేరుతుందన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో కావలి ఇస్కాన్ సెంటర్ బాధ్యులు చంద్రశేఖర్‌ప్రభు, యాత్ర కమిటీ నిర్వాహకులు మాధవరెడ్డి, నల్లూరు రవికుమార్, మక్కే వెంకట సుబ్బయ్య, ఆరికట్ల మధుసూదన్‌రావు, యం.మాలకొండారెడ్డిలు పాల్గొన్నారు.

క్రీడల పట్ల కూడా ప్రత్యేక మక్కువ చూపాలి

కోవూరు,డిసెంబరు 7 ప్రభాతవార్త : విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా ప్రత్యేక మక్కువ చూపాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం క్రీడల అభివృద్ధి నిమిత్తం తన సొంత నిధుల నుంచి 65 వేల రూపాయలను బాక్సింగ్ కిట్ కొనుగోలుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు మెదడుకు మంచి పదును పెడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతివిద్యార్థి ఆటల పట్ల దృష్టి పెట్టాలన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కోవూరు మండలానికి జిల్లా స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా క్రీడాకారులు అధిక సంఖ్యలో పేరు తెచ్చేలా ముందుకు సాగుతున్నారన్నారు. దానిని నిలబెడుతూ మరింత మంది క్రీడాకారులు తయారు కావాలన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి క్రీడాకారులను వెలికి తీసేందుకే జగనన్న క్రీడా సంబరాలు నిర్వహించారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహ మూర్తి,ఫిజికల్ డైరెక్టర్ దేవిక, డీవీ సుబ్బమ్మ, పీఈటీ ప్రసాద్‌రెడ్డి,వైసీపీ నేతలు అనూప్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి జగదీష్, శ్రీనివాసరెడ్డిలు ఉన్నారు.

మహిళలపై హింస వద్దు.. సురక్షిత సమాజం కావాలి

నెల్లూరు టౌన్, డిసెంబరు 7, ప్రభాతవార్త: జిల్లా ఐసీడీయస్, ఐసీపీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. మహిళలపై హింస వద్దు - సురక్షిత సమాజమే కావాలి. బేటీ బచావో.. బేటీ పడావో.. (ఆడపిల్లను రక్షించండి.. ఆడపిల్లను చదివించండి...) అనే నినాదాలు చేస్తూ సర్వోదయ డిగ్రీ కాలేజి నుంచి కె.వి.ఆర్. పెట్రోల్ బంకు వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, ఐసీడీయస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె.సౌజన్య, వైద్య ఆరోగ్య శాఖాధికారి పెంచలయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి జి.వెంకటప్రసాద్, ఐసీడీయస్ అర్బన్ సీడీపీవో బి.అనురాధ, వెంకటాచలం సీడీపీవో విజయలక్ష్మి, బాలల సంరక్షణ అధికారిణి సి.హెచ్.సమత తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో నారాయణ నర్సింగ్ కాలేజీ, దుర్గ నర్సింగ్ కాలేజీ, విద్యార్థినీలు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీకార్యకర్తలు,ఐసీడీయస్, ఐసీపీఎస్‌సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం

కోవూరు,డిసెంబరు 4 ప్రభాతవార్త : కోవూరులోని పోలేరమ్మ వీధిలో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమాలు బుధవారం కన్నులపండువగా ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు 101 మంది మహిళలచే కలిశ బిందె మహోత్సవాన్ని స్థానిక వీరాంజనేయ స్వామి దేవస్థానం నుంచి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. గురువారం ఉదయం 9 నుంచి 9.30 గంటల లోగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఉంటుందని ఆలయ నిర్మాణ కర్త పోలుదాసు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అమ్మవారి విగ్రహ గ్రామోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా చేపట్టారు.

ఎనెల్‌లో అరుదైన శస్త్రచికిత్స

నెల్లూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం తొలిసారిగా తమ ఆసుపత్రిలో అత్యంత అరుదైన గుండె శస్త్రచికిత్సను నిర్వహించామని ఎనెల్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రముఖ గుండె వైద్య నిపుణులు కులారి.నాగేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఆసుపత్రిలో బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించి వివరాలను తెలిపారు. నగరంలోనే మొదటసారిగా ఒసిటీ (మైక్రో) అనే పరికరాన్ని గుండె రక్తనాళాల్లోకి పంపించి అక్కడ చిత్రాలను తీసుకుని తద్వారా ఆక్యూరసీతో గుండెలో స్టంట్స్‌ను వేయడం జరిగిందన్నారు. మహా నగరాల్లోనే మాత్రమే వినియోగించే ఇటువంటి అడ్వాన్స్‌డ్ చికిత్సను తమ ఆసుపత్రికి తీసుకువచ్చామని కులారి పేర్కొన్నారు. ఒసీటి(మెక్‌రొ కెమెరా) పరికరంతో ఈ శస్త్రచికిత్స ఖర్చు లక్షా 40వేలు అవుతుందన్నారు. ఎనెల్ ఆసుపత్రిలో గుండె వైద్యానికి సంబంధించి అన్ని రకాల అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రోగులకు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. తమ ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందించేందుకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని ఎనెల్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ దశరథ నాగేంద్రప్రసాద్ తెలియచేశారు.

బీసీలను టీడీపీ నుండి వేరుచేయడం సామాన్యం కాదు

నెల్లూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం బీసీల గుండె చప్పుడు టీడీపీ అని, వైసీపీ తలపెట్టిన జయహో బీసీ టిడిపి బహిరంగ సభ పేరు దొంగలిచినంత సులభం కాదని బీసీలను టీడీపీ నుండి వేరు చేయడం సాధ్యం కాదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర యాదవ్ బుధవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల పట్ల వైసీపీ వైఖరికి నేడు తలపెట్టిన బహిరంగ సభ పేరు జయహో బీసీకి పొంతన కుదరడం లేదన్నారు. ఆ సభకు బీసీల వంచన అనే పేరు సరిపోతుందన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో బీసీలు అణచివేతకు గురి అవుతున్నారని ఆయన ఆరోపించారు. తమకు అన్యాయం జరుగుతుందని ప్రశ్నించే బీసీలపై దాడులు నిత్యకృత్యం అయ్యాయన్నారు. పుంగనూరుకు చెందిన బీసీ నేత రామచంద్రయాదవ్ ఇంటిపై జరిగిన దాడి వైసీపీ నిజ స్వరూపానికి నిదర్శనమని వివరించారు. మూడున్నరేళ్ళ వైసీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. బీసీలు వైసీపీని నమ్మరని, టీడీపీని నుంచి వారిని వేరు చేయడం జగన్ తరం కాదన్నారు. ఏమి ఉద్ధరించారని జయహో బీసీ నిర్వహిస్తున్నారు, 34శాతం ఉన్న రిజర్వేషన్‌ని 24 శాతానికి తగ్గించినందుకాని ఆయన ప్రశ్నించాడు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి రుణం అందించిన పాపాన జగన్ పోలేదన్నారు. ప్రధాన పదవులను తన సామాజిక వర్గానికి కేటాయించి, ఉత్సవ విగ్రహాల లాంటి పదవులను, నిధులు లేని కార్పొరేషన్లను బీసీలకు అంటగట్టారని ఆరోపించాడు. టీడీపీతోనే బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత స్థానాలు పొందన్నారన్నారు. కర్నూలులో వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు కుమ్మరించి అధికారాన్ని ఉపయోగించి నిర్వహించిన సీమగర్జన ప్రజల మద్ధతు లేక ఆ సభ తుస్సుమందన్నారు. అంతకు మించి నెల్లూరులో జరిగిన జయహో బీసీ పూర్తిస్థాయిలో విఫలమైందని రవిచంద్ర ఆ ప్రకటనలో తెలియచేశారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా మరోసారి 'ఉప్పుటూరి'



కావలి రూరల్, డిసెంబరు 7 ప్రభాతవార్త ఎపి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మళ్లీ కావలికి చెందిన ఉప్పుటూరి బాలగురుస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడ అయోధ్యనగర్‌లోని పండూరి సంగమయ్య నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో ఎపి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.ఎజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎపి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉప్పుటూరి గురుస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన రాష్ట్ర అధ్యక్షులుగా మరోసారి పసుపుల శ్రీనివాస్‌ని రాయలసీమ నుంచి ఎన్నుకున్నారు. మహిళా రాష్ట్ర అధ్యక్షురాలుగా కాపారపు అప్పల నరసమ్మను ఉత్తరాంధ్ర నుంచి ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర మెయిన్ కమిటీ, యువజన కమిటీని, అధికార ప్రతినిధు ల్ని,కార్యదర్శులను, సహాయ కార్యదర్శులను, ఆఫీస్ బేరర్స్‌ను అన్ని జిల్లాల ముఖ్య నాయకులు అభినందనలు తెలిపి సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాలగురుస్వామిని పలువురు అభినందించారు.

ద్విచక్రవాహనాలు ఢీ-ఒకరు మృతి

సీతారామపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన బుధవారం మండలకేంద్రమైన సీతారామపురంలో చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే స్థానిక ఎల్‌విఆర్ జూనియర్ కళాశాల సమీపాన రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకున్నాయి.ఈ సంఘటనలో చెర్లపల్లి వెంకటయ్య (60) అనే వ్యక్తి మృతి చెందాడు. సీతారామపురం పంచాయితీ ఏనుగుల వారి కొట్టాల గ్రామానికిచెందిన చెర్ల పల్లి వెంకటయ్య ద్విచక్రవాహనంపై సీతారామపురానికి వస్తుండగా సీతారామపురం హరిజనవాడకు చెందిన పిడితల వెంకటేష్ అనే వ్యక్తి మద్యం సేవించి సీతారామపురం నుండి సంగసాని పల్లిలోని బంధువుల ఇంటికి వెళుతున్న నేపద్యంలో ఇరువురు ద్విచక్రవాహనాలు ఎదురెదుగా ఢీకున్నాయి. ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో హుటాహుటీన 108 వాహనం నందు సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఉదయగిరి ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్లారు.చర్లపల్లి వెంకటయ్య చికిత్స పొందుతు మృతి చెందాడు.పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విధ్యార్థులకు విధ్యనే ఉజ్వల భవిష్యత్

కొండాపురం,డిశెంబర్07, ప్రభాతవార్త; సమాజంలో విధ్య ఒక్కటే ఉజ్వల భవిష్యత్‌కి దోహద డుతుందనిప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త యం.మాలకొండారెడ్డి తెలిపారు. బుదవారం కొండాపురం మండలంలోని రేణమాల ప్రాథమిక పాఠశాలలో జరిగిన విద్యా హక్కుల చట్టం అనే అంశంపైఅవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు ఆశయాల కొనసాగింపులో బాగంగా ప్రతిఒక్కరూ విధ్యను అభ్యశించి పేదరికాన్ని నిర్మూలించాలన్నారు. సంపద సృష్టించే కష్టజీవులు వారి పిల్లలనుబడి బయట తిప్పకుండా పాఠశాలలకు పంపిఉన్నత విధ్యను పూర్తి చేయించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమ్మ,ఉపాధ్యాయులు కృష్ణయ్య ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.